# ధవళేశ్వరం వద్ద వరద ఉద్ధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త ) :**



జిల్లాలో, అదే విధంగా పై ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నదికి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నట్లు, ఆమేరకు క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. మంగళవారం ఉదయం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరిలో వరద తాకిడి పెరిగిందని, భద్రాచలం వద్ద మిగులు జలాలను ఎప్పటికప్పుడు విడుదల చేయడంతో ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా గోదావరి ఉద్ధృతి కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈనెల 21న మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే అవకాశముందని, ఆ మేరకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. అధికారులు, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇప్పటికే పునరావాస కేంద్రాల్లో తగిన ముందస్తు ఏర్పాటు చేయడంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి యాత్రికులకు సూచిస్తూ గోదావరిలో స్నానాలు ఆచరించేవారు లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అధికారుల హెచ్చరికలను అనుసరించి అప్రమత్తంగా ఉండాలన్నారు. పై ప్రాంతాల్లో నీటి మట్టం తగ్గుతున్నప్పటికీ యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవిన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఆదిత్య ఫార్మసి లో ఆరోగ్య అవగాహన

**గండేపల్లి , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త )**



గండేపల్లి మండలం సూరంపాలెం లోని ఆదిత్య యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఫార్మసీ లో "యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ టైఫాయిడ్ వ్యాక్సినేషన్" పై ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫార్మసీ విద్యార్థులను ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు దారితీసే లక్ష్యంతో చేపట్టినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డాక్టర్ మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భారత్ బయోటెక్ రీజినల్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ టైఫాయిడ్‌కు కారణమయ్యే సాల్మొనెల్లా టైఫీ సూక్ష్మజీవి వివిధ యాంటీ బయాటిక్స్‌కు ఎలా ప్రతిఘటన (రెసిస్టెన్స్) పెంచుకుం టున్నదనీ వివరించారు. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ దేశంలో మరణాల రేటును పెంచుతున్న ప్రధాన ప్రజారోగ్య సవాలుగా మారుతుందని పేర్కొన్నారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ డా. డి. సతీష్ కుమార్ మాట్లాడుతూ టైఫాయిడ్ వ్యాక్సినేషన్ ద్వారా సంక్రమణలను నిరోధించవచ్చని, అలాగే కొన్ని పౌల్ట్రీ ఫార్మ్‌లలో యాంటీబయాటిక్స్ దుర్వినియోగం వలన మానవులకు కూడా ప్రభావం చూపే రెసిస్టెన్స్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. డి. సతీష్ కుమార్, డా. భాస్కరరావు, మాధవి విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**కోనసీమ బ్యూరో , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త )**

ది ప్రొఫినల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట మండలం లో 156 వ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోస్సవంని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఫోటోగ్రాఫర్స్ అందరూ కొత్తపేట మెయిన్ రోడ్ లో ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే మండే చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం యూనియన్ లో ఉన్న సీనియర్ ఫోటో గ్రాఫర్స్ గా ఉన్న కె. శివకుమార్, వై. ప్రభాకర్, కె. భాస్కర్ ,వై. శివకళ్యాణ కుమార్, ఎస్. ఏడుకొండలు ,జి. దసరా బుల్లోడు,బి.ఎస్. రంగనాథబాబు,బి.నాగ మాణిక్యంని సాలువా కప్పి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ గంధం పెద్దిరాజు , వైస్ ప్రెసిడెంట్ పి. శ్రీను,సెక్రటరీ డి.శ్రీను, టెజరర్ వై. శివకళ్యాణ కుమార్, మెంబర్స్ మరియు పెద్దలు జిల్లా ప్రెసిడెంట్ జి.సురేష్, నామాల వెంకటేశ్వరరావు కె. బంగార్రాజు, ఎమ్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మాటలు చెప్పలేని భావాలు ఫోటో చెబుతుంది : సీఐ భీమరాజు

**అంబాజీపేట , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త ) :**



మాటలు చెప్పలేని భావాలు ఒక్క ఫోటో చెబుతుందని, గత స్మృతులు తీపి జ్ఞాపకాలకు ఫోటో ఉత్తమమైనదని అందరికీ అటువంటి మధురస్మృతులను మిగిల్చిన కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే చిరస్మరనీయులని సీఐ ఆర్.భీమరాజు అన్నారు. అంబాజీపేట మండల ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్, యూనియన్ ల ఆధ్వర్యంలో అంబాజీపేట లో ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు యనమదల వెంకటరమణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్లు కెమెరా రూపకర్త లూయిస్ ధాగూరే చిత్రపటాని పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించి, ఫోటోగ్రాఫర్ల జెండాను ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షులు గంటా వెంకటగిరి, వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి రాము, కార్యదర్శి పిల్లి వీరప్రతాప్,ట్రెజరర్ కొప్పిశెట్టి శ్యామ ధనవరప్రసాద్,జాయిట్ సెక్రటరీ నెల్లి వినోద్కుమార్ పాల్గొన్నారు.

# మస్కిటో ఫిష్ ద్వారా దోమల లార్వా నిర్మూలన



**అంబాజీపేట , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త ) :**

నీటి నిల్వల్లో దోమల లార్వాలను నిర్మూలించేందుకు గంభూసీయా చేపల (మస్కిటో ఫిష్) ద్వారా సాధ్యమవుతుందని సబ్ యూనిట్ అధికారి ఎన్.వి.రామారావు తెలిపారు. అంబాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కె.ఎన్.శ్రీనివాస్ అధ్యక్షతన గంభూసీయా చేపలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ఇంటి పరిసరాల్ల ఉన్న నీటి నిల్వలు, చెరువులు, బావులు, మురుకు గుంటలు, నీటి నిల్వ ఉన్న వాటిలో ఈ గంభూసీయా చేపలను వదిలిపెట్టాలన్నారు. గంభూసియా చేపల వలన రసాయన రహిత దోమల నియంత్రణ, సహజ పరిసరాలకు హాని లేకుండా నియంత్రిస్తుందన్నారు. క్రిమి సంహారిక వ్యయాన్ని తగ్గించి, పరిసరాలను ఆరోగ్యంగా మెరుగు పరస్తుందన్నారు. ఈ గంభూసీయా చేపలను ఉదయం, సాయంత్రం సమయంలో మాత్రమే నీటి నిలవల్లో వదిలిపెట్టాలన్నారు. డీఎంఓ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఈ చేపలను పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం గంభూసీయ చేపలను ఆయా గ్రామాల హెల్త్ అసిస్టెంట్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బి.అప్పారావు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల లార్వా నిర్మూలనకు గంబూసియా చేపలు

**మామిడికుదురు , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త ) :**



దోమల లార్వా నిర్మూలనకు గంబూసియా చేపలు ఎంతగానో ఉపయోగ పడతాయని అమలాపురం డిఎల్పిఓ పి.బొజ్జరాజు లూటుకుర్రు పిహెచ్సి వైద్యాధికారిణి డి.సత్యవతి పేర్కొన్నారు. మంగళవారం పాశర్లపూడి బాడవలో గంబూసియా చేపలను విడుదల చేశారు.ఇవి దోమలను సమర్ధవంతంగా నిర్మూలిస్తాయన్నారు.మండల పరిధిలోని లూటుకుర్రు,ఈదరాడ,ఆదుర్రు గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమం జరిగింది.ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి వాసు,సర్పంచ్ కొనుకు ప్రేమజ్యోతి,హెల్త్ అసిస్టెంట్ కె.సూర్యనారాయణ, ఎఎన్ఎం,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 25న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ పర్యటనను విజయవంతం చేయాలి

**కోనసీమ బ్యూరో , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త ) :**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం అమలాపురం సత్యనారాయణ విలాన్ లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్, రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి జయ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ ర్యాలీ సంబంధించిన పూర్తి కార్యాచరణను మరియు చేయవలసిన కార్యక్రమాలను ఈ సందర్భంగా జిల్లా పెద్దలు, నాయకులకు, మండల అధ్యక్షులకు ఇన్చార్జిలకు ప్రధాన కార్యదర్శులకు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అడబాల మాట్లాడుతూ ఈ నెల 25న ఉదయం రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అమలాపురం లో బస్టాండ్ సమీపంలో చాయ్ పే చర్చా కార్యక్రమం అనంతరం శోభా యాత్ర (పాదయాత్ర) గడియార స్తంభం మీదుగా ర్యాలీ కొనసాగుతుందని, అనంతరం బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో దేవానంద్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ మీద విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య విలువలు గురించి మీరా మాట్లాడేది అన్నారు. పులివెందుల లో ఎప్పుడైనా స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయా అన్నారు. కూటమి ప్రభుత్వంలో పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు సేచ్ఛగా జరిగాయి. ఓటర్లు భయం లేకుండా వచ్చి ఓట్లు వేశారన్నారు. రాష్ట్రంలో కూటమికి ఆదరణ పెరుగుతుందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సారథ్యం అనే పేరుతో చేస్తున్న పర్యటనల్లో అద్భుత స్పందన వస్తుందన్నారు. పార్టీలకతీతంగా ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు . రమేష్ నాయుడు మాట్లాడుతూ సారథ్యం కార్యక్రమం ద్వారా సమాజానికి ఉపయోగపడిన వారిని కాబోయే తరాలకు పరిచయం చేసే విధంగా మాధవ్ చేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో అమలాపురం లో అద్భుతమైన స్వాగతం పలుకుదాం అని పిలుపు నిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి జయప్రకాశ్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ బాధ్యతలు స్వీకరించాక అన్ని జిల్లాలలో క్షేత్ర స్థాయిలో పర్యటన చేస్తున్నారు. 25 వ తేదీన అమలాపురం లో పర్యటన చేస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల కలిగే లాభాలు ప్రజలకు అర్థం అయిందని, గత జగన్ నాయకత్వం లో అరాచక పాలన జరిగింది అని, అనంతరం ప్రజలు విసిగిపోయి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. అమరావతి మునిగి పోతుందని అసత్యం ప్రచారం చేశారు. వాస్తవంగా అమరావతి లో ఎక్కడ మునిగిపోయే పరిస్తితి లేదు. ఎన్నో కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి సిద్ధం గా ఉన్నాయి. కానీ వైసీపీ నేతలు పెట్టుబడి పెట్టేవారిని భయపెడు తున్నారన్నారు. ఇక్కడ పెట్టుబడి పెడితే నష్టపోతారు అని వారికి చెబుతున్నారని అన్నారు. ప్రజలు వైసీపీని తరిమికొట్టే పరిస్థితి ఏర్పడింది. జగన్ జాతీయ జెండా ను కూడా ఎగర వేయలేని పరిస్థితి ఉంది. వాళ్ళ సొంత మీడియా చానళ్ల ద్వారా అసత్య ప్రచా రాలు చేస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, జిల్లా ఇన్చార్జి పొట్లూరి రామ్మోహన్, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, గుంటూరు జిల్లా ఇంచార్జీ తమనంపూడి రామకృష్ణారెడ్డి, అనకాపల్లి జిల్లా ఇంచార్జీ కర్రి చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, జిల్లా ప్రధాన కార్యదర్శిలు చీకురమెల్లి శ్రీనివాసరావు, సలాది వీరబాబు, కొప్ప నాతి దత్తాత్రేయ, అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యాల భాషా, జిల్లా పదాది కారులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతకుమారిని కలిసిన టిడిపి నాయకులు



**అంబాజీపేట,ఆగష్టు 19 , ( ప్రభాతవార్త )**

రాష్ట్ర బీసీ సహకార ఆర్థిక సహాయ సంస్థ చైర్మన్ రెడ్డి అనంత కుమారిని మండల టిడిపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్తపేటలోని వారి స్వగృహం వద్ద అనంత కుమారితోపాటు సుబ్రహ్మణ్యంను సన్మానించారు. ఇటీవల అంబాజీపేట ఏఎంసి పాలక వర్గ సభ్యుడిగా నియమితులైన ముక్కామల గ్రామానికి చెందిన గంధం వెంకటేశ్వరరావును రెడ్డి సుబ్రహ్మణ్యం,అనంత కుమారి దంపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగుమళ్ళ వీరభద్ర రావు,పెట్టాకృష్ణ,ఆకులసూరిబాబులు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ లో యువకుడు మృతి

**కాకినాడ రూరల్ , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త ) :**

కాకినాడ జిల్లాలోని సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ విషాదంగా మారింది. రన్నింగ్ ఈవెంట్స్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఓ యువకుడు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీలో పరుగు పూర్తయిన తర్వాత కుప్పకూలిపోయి మరణించాడు. విజయనగరం జిల్లా, సంత కవిటి మండలం, శ్రీహరినాయుడు పేటకు చెందిన గంట్రెడ్డి సాయికిరణ్ (20) తన భవిష్యత్తు కోసం ఆర్మీలో చేరాలనే ఆశతో ఈ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చాడు. మంగళవారం ఉదయం 6:45 గంటలకు, 1600 మీటర్ల పరుగుపందెంలో రెండో బ్యాచ్ అభ్యర్థిగా సాయికిరణ్ పరుగు పూర్తి చేశాడు. కానీ పరుగు పూర్తయిన వెంటనే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. అక్కడ ఉన్నవారు వెంటనే అప్రమత్తమై అంబులెన్స్ ద్వారా సాయికిరణ్‌ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నప్పటికీ, సాయికిరణ్ పరిస్థితి విషమించడంతో సాయంత్రం 5:15 గంటల ప్రాంతంలో మరణించినట్లు సమాచారం. ఈ విషాద ఘటన యువకుడి కుటుంబ సభ్యులను, స్నేహితులను తీవ్ర శోకంలో ముంచివేసింది. ఈ విషయంపై సర్పవరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. పెద్దిరాజు మాట్లాడుతూ ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని తెలిపారు. దేశ సేవ చేయాలనే కలలతో వచ్చిన యువకుడు ఇలా అర్ధాంతరంగా మరణించడం అందరినీ కలచివేసింది.

# మాటలు చెప్పలేని భావాలు ఫోటో చెబుతుంది : సీఐ భీమరాజు

**అంబాజీపేట , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త )**



మాటలు చెప్పలేని భావాలు ఒక్క ఫోటో చెబుతుందని, గత స్మృతులు తీపి జ్ఞాపకాలకు ఫోటో ఉత్తమమైనదని అందరికీ అటువంటి మధురస్మృతులను మిగిల్చిన కెమెరా సృష్టికర్త లూయిస్ డాగూరే చిరస్మరనీయులని సీఐ ఆర్.భీమ రాజు అన్నారు. అంబాజీపేట మండల ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్, యూనియన్ ల ఆధ్వర్యంలో అంబాజీ పేటలో ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు యనమదల వెంకటరమణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్లు కెమెరా రూపకర్త లూయిస్ ధాగూరే చిత్రపటాని పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించి, ఫోటోగ్రాఫర్ల జెండాను ఆవిష్కరించారు. గౌరవ అధ్యక్షులు గంటా వెంకటగిరి, వైస్ ప్రెసిడెంట్ మట్టపర్తి రాము, కార్యదర్శి పిల్లి వీరప్రతాప్,ట్రెజరర్ కొప్పిశెట్టి శ్యామ ధనవరప్రసాద్,జాయిట్ సెక్రటరీ నెల్లి వినోద్కుమార్ పాల్గొన్నారు.

# రావులపాలెంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**రావులపాలెం , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త ) :**

రావులపాలెంలో మంగళవారం ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాలకు చెందిన ఫోటో, వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డాగురే జయంతి, ఫోటోగ్రఫీ దినోత్సవాలను పురస్కరించుకుని స్థానిక కోనసీమ ముఖద్వారం వద్ద నుంచి అంకాలమ్మ గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఫోటో గ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. అలాగే స్థానిక బ్రైట్ లైట్ అంధుల పాఠశాలలో విద్యార్థులకు, సత్యసాయి సేవాకేంద్రంలో అనాధలు, వృద్దులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అంకాలమ్మ గుడి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు గుబ్బల వెంకటరమణ, కార్యదర్శి రాగి ఆంజనేయులు, మాజీ అధ్యక్షుడు నల్లమిల్లి రామారెడ్డి, మనోజ్ కుమార్, చింతారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కన్నబాబుకు పితృవియోగం

**కాకినాడ రూరల్ , ఆగష్టు 19 , ( ప్రభాతవార్త ) :**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్య నారాయణ (77) మంగళవారం ఉదయం ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. అందర్నీ ఆప్యాయంగా పలకరి ంచే కురసాల సత్యనారాయణ లేరు అన్న వార్త తెలియడంతో రూరల్ నియోజకవర్గం లో విషాద ఛాయలు అలముకున్నాయి. పలువురు వైసిపి నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కన్నబాబు ఇంటి కి చేరుకుని సత్యనారాయణ మృతదేహానికి నివాళులర్పించారు.వైసిపి రాష్ట్ర ప్రధాన సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బొత్స సత్య నారా యణ,మాజీ ఎంపీ వంగా గీత, జిల్లా అధ్యక్షు డు దాడిశెట్టి రాజా, మాజీ శాసనసభ్యులు తోట నరసిం హం,చిర్ల జగ్గిరెడ్డి, జక్కంపూడి రాజా, చెల్లుబోయిన వేణుగో పాలకృష్ణ, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, గుడివాడ అమర్నాథ్ , వైసిపి ఉభయగోదావరి జిల్లా మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి శర్మ దంపతులు, పుల్ల చందు,ఎమ్మెల్సీ రాజశేఖర్, పిల్లి అనంతలక్ష్మి సత్య నారాయణమూర్తి దంపతులు, పలువురు ప్రజా ప్రతినిధులు పార్థివ దేహాన్ని సందర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ కన్నబాబును, సినీ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ ను ఫోన్లో పలకరించి కుటుంబ సభ్యులందరూ ధైర్యంగా ఉండాలని పెద్దాయన మృతి పట్ల సంతాపం తెలిపి విచారం వ్యక్తం చేశారు.

